క్లుప్తంగా

కాంగ్రెస్‌లో స్వార్థపరులకు చోటు లేదు

టీపీసీసీ సభ్యుడు కర్నె శ్రీనివాస్


కర్నె శ్రీనివాస్

పెద్దశంకరంపేట(మెదక్): కాంగ్రెస్ పార్టీలో స్వార్థపరులకు చోటులేదని టీపీసీసీ సభ్యుడు కర్నె శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలో భూదందాలు చేసిన కొంతమంది కాంగ్రెస్‌లో చేరి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నామరన్నారు. తమ స్వార్థ రాజకీయాలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దని హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన సూచించారు.

మాజీ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే


హరీశ్ రావును కలిసిన ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ నాయకులు

నర్సాపూర్: మాజీ మంత్రి హరీశ్ రావును ఎమ్మెల్యే సునీతారెడ్డి శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. హరీశ్‌రావు ఇటీవల లండన్ పర్యటనకు వెళ్లి శనివారం హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసినట్లు సునీతారెడ్డి చెప్పారు. ఆమె వెంట బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

గురుకులంలో ప్రవేశాలు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రంలోని గిరిజన బాలికల స్పోర్ట్స్ గురుకులంలో 5వ తరగతిలో ప్రవేశాల కోసం ఎంపిక పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆర్‌సీఓ గంగారాం నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థినులు ఈనెల 8, 9 తేదీల్లో చేగుంట గిరిజన గురుకులంలో నిర్వహించే పరీక్షకు రాయాలని తెలిపారు. ఈ మేరకు బోనఫైడ్, కులధృవీకరణ సర్టిఫికెట్‌తో దేహదారుఢ్య పరీక్షలకు హాజరుకావాలన్నారు.

సామాజిక తనిఖీపై గ్రామసభ


వివరాలు వెల్లడిస్తున్న డీఆర్‌పీ సత్యనారాయణ

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని చిట్కుల్‌లో మూడు రోజులుగా తమ బృందంతో కలిసి చేసిన సామాజిక తనిఖీపై శనివారం గ్రామసభ నిర్వహించామని డీఆర్‌పీ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024–25 ఏడాదిలో గ్రామంలో చేపట్టిన చెరువుల పూడికతీత, నాటిన మొక్కల వివరాలు, పాంపాండ్, పశువుల పాక నిర్మాణాలు వంటి పనులను పరిశీలించామన్నారు. సుమారు రూ. 26 లక్షలకు సంబంధించిన వివరాలపై చర్చించామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతి, ఈసీ భగవాన్‌రెడ్డి, టీఏ సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగదాంబదేవి మాలాధారణలో గిరిజనులు


మాల ధరించిన గిరిజనులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి దేవులతండా, కొడిపల్లి బతుకమ్మతండాలలో గిరిజనులు శనివారం జగదాంబదేవి, సేవాలాల్ మహరాజ్ మాలాధారణ చేశారు. ఈ మేరకు తండాలోని ఆలయం వద్ద 21రోజుల మండలదీక్షలో భాగంగా జగదాంబదేవి మాల ధరించారు. అనంతరం ఈనెల 26న మహారాష్ట్రలోని పొరదేవి ఆలయంలో పూజలు చేసి దీక్ష విరమణ చేయనున్నట్లు గిరిజనులు తెలిపారు.

వన దుర్గమ్మకు పల్లకీసేవ

పాపన్నపేట(మెదక్): పౌర్ణమి పురస్కరించుకొని శనివారం ఏడుపాయల వన దుర్గమ్మకు పల్లకీసేవ నిర్వహించారు. ఈ మేరకు రాజగోపురంలో ఉన్న ఉత్సవ విగ్రహానికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పల్లకీపై ఉంచి దుర్గమ్మ తల్లికి జై అంటూ భక్తులు ముందుకు కదిలారు.

నేడు సిద్ధేశ్వర ఆలయం మూసివేత

జహీరాబాద్ టౌన్: చంద్రగ్రహణం కారణంగా ఆదివారం పట్టణ సమీపంలోని ప్రసిద్ధ శ్రీసిద్ధేశ్వర ఆలయాన్ని మూసి వేస్తున్నట్లు ప్రధాన అర్చకులు సంగమేశ్వరస్వామి శనివారం ప్రకటనలో తెలిపారు. చంద్రగ్రహణం వల్ల మధ్యాహ్నం 1 గంట నుంచి 8 తేదీ వరకు ఆలయం మూసి ఉంటుందని, సోమవారం తిరిగి ప్రారంభమవుతుందని చెప్పారు.

వినాయకా.. సెలవికా

గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు • వైభవంగా కొనసాగిన శోభాయాత్ర

జిల్లా వ్యాప్తంగా మండపాల్లో కొలువైన గణనాథులను శనివారం అట్టహాసంగా నిమజ్జనానికి తరలించారు. భక్తుల సాంస్కృతిక కార్యక్రమాలు, డీజే పాటలతో శోభాయాత్ర హోరెత్తింది. వేలాదిగా తరలివచ్చిన భక్తుల జయజయధ్వానాల నడుమ గణనాతులు గంగమ్మ ఒడికి చేరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.


రామాయంపేట: రెడ్డి కాలనీ హనుమాన్ ఆలయం వద్ద మహిళల సందడి


మెదక్ కలెక్టరేట్: శోభాయాత్రకు స్వాగతం పలుకుతున్న ఆర్డీఓ రమాదేవి


చిన్నశంకరంపేట: నార్సింగిలో పూజలు నిర్వహిస్తున్న యువజన సంఘం సభ్యులు


మనోహరాబాద్: కాళ్లకల్‌లో క్రేజీబాయ్స్ వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న భక్తులు


చేగుంట: సిద్ధిబుద్ధి వినాయక కల్యాణంలో రెవెన్యూ అధికారులు, ఉత్సవకమిటీ సభ్యులు


కొల్చారం: లడ్డూను వేలంపాటలో దక్కించుకున్న లింగారెడ్డితో నిర్వాహకులు


పాపన్నపేట: వరసిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ లడ్డూ వేలం వేస్తున్న దృశ్యం


చిన్నశంకరంపేటలో గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్


చిన్నశంకరంపేట: వైభవంగా కొనసాగుతున్న వినాయక శోభాయాత్ర


శివ్వంపేట: చాకరిమెట్లలో ఎడ్లబండిపై వినాయకుడి నిమజ్జనోత్సవం


శివ్వంపేట: చిన్నగొట్టిముక్కలో వేలంపాటలో లడ్డూ దక్కించుకున్న గోపి


రామాయంపేట: రెడ్డి కాలనీలో కోలాటం ఆడుతున్న మహిళలు


పెద్దశంకరంపేటలో వినాయక శోభాయాత్ర

ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం


తూప్రాన్‌లో మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ శ్రేణులు

తూప్రాన్: జీఎస్టీ తగ్గించి కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిందని బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు భూమన్నగరి జానకిరామ్ గౌడ్ అన్నారు. స్థానిక మున్సిపల్ బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి శనివారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిత్యావసర సరుకులు తక్కువ ధరకు అందించాలనే ఉద్దేశంతో జీఎస్టీని తగ్గించినందుకు ప్రధానికి కృతజ్ఞతలు చెప్పారు. పేద, మధ్యతరగతి వర్గానికి ఇది మోదీ ఇచ్చిన గొప్ప బహుమానం అన్నారు. దసరా, బతుకమ్మ, దీపావళి పండుగల ముందు జీఎస్టీ తగ్గించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ నాయకులు దుర్గరాజుయాదవ్, బీజేపీ మాజీ కౌన్సిలర్ నర్సోజి, కిషన్ మోర్చా జిల్లా నాయకులు నర్సింహారెడ్డి, స్టేట్ కౌన్సిలింగ్ నెంబర్ యాదగిరి, మున్సిపల్ జనరల్ సెక్రటరీ శరత్, అమర్, అధ్యక్షులు వీరభద్ర, మల్లేష్ యాదవ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఓటరు లిస్టు ప్రదర్శన


చిలప్‌చెడ్: ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్న ఎంపీడీఓ ప్రశాంత్


కౌడిపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్న ఎంపీడీఓ, ఎంపీఓ

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని ఆరు ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు సంబంధించి ఓటరు జాబితాను స్థానిక ఎంపీడీఓ కార్యాయలంలో శనివారం ప్రదర్శించామని ఎంపీడీఓ ప్రశాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఓటరు జాబితాను గ్రామ పంచాయతీలలో సైతం అందుబాటులో ఉంచామన్నారు. ఈ జాబితాపై అభ్యంతరాలుంటే ఈ నెల 8 వరకు పంచాయతీ కార్యదర్శులకు తెలపాలని సూచించారు.

కౌడిపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో..

కౌడిపల్లి(నర్సాపూర్): స్థానిక ఎంపీడీఓ కార్యాలయంతోపాటు వివిధ గ్రామాల్లో శనివారం ఓటరు జాబితాను ప్రదర్శించినట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కలీముల్ల, పంచాయతీ కార్యర్శులు వెంకటేశం, నరహరి తదితరులు పాల్గొన్నారు.

చేగుంట ఎంపీడీఓ కార్యాలయంలో..

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రంలోని చేగుంట ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఓటర్ల జాబితాను నోటీసు బోర్డులో ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ చిన్నారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది విజయ్, శ్రీశైలం పాల్గొన్నారు.

ఓటర్ లిస్టుల ప్రదర్శన

మనోహరాబాద్(తూప్రాన్): ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలపై ఓటర్ల జాబితాను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని నోటీస్ బోర్డులో శనివారం ప్రదర్శించారు. ఓటర్ లిస్టులో అభ్యంతరాలుంటే సోమవారంలోగా తెలపాలని ఎంపీడీఓ రవీందర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.


చేగుంట ఎంపీడీఓ కార్యాలయంలో

12 ఎంపీటీసీలు...65 పోలింగ్ కేంద్రాలు

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలో ఒక జెడ్పీటీసీ స్థానంతో పాటు 12 ఎంపీటీసీ నియోజవర్గాలను గుర్తించినట్లు ఎంపీడీఓ దామోదర్ తెలిపారు. తెలిపారు. మండలంలో 31,565 మంది ఓటర్లు ఉండగా.. 65 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు.

నార్సింగిలో 5 ఎంపీటీసీలు...

నార్సింగి మండలంలో 5 ఎంపీటీసీ స్థానాలను, ఒక జెడ్పీటీసీ స్థానం గుర్తించినట్లు ఎంపీడీఓ ఆనంద్ కుమార్ తెలిపారు. అలాగే మండలంలో 13,401 ఓటర్లు ఉండగా.. 31 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

భూ భారతితో భూ సమస్యల పరిష్కారం

చిన్నశంకరంపేట(మెదక్): భూ భారతితో భూ సమస్యలు పరిష్కారమవుతాయని తహసీల్దార్ మాలతి అన్నారు. ధరణి అమలు సమయంలో మండలంలోని వెంకట్రావుపల్లికి చెందిన రైతు భూమవ్వ చెందిన భూమి.. మరో రైతు దుబ్బవ్వ పేరున పట్టా పాస్‌పుస్తకంలో వచ్చిందన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం ఏడేళ్లుగా తిరుగుతున్నా ఫలితం దక్కలేదన్నారు. ఇటీవల భూ భారతి గ్రామసభలో రైతు భూమవ్వ దరఖాస్తు చేయగా.. దబ్బవ్వకు నోటీస్ ఇచ్చి పంచనామా నిర్వహించి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. అనంతరం రైతులకు పట్టపాస్ పుస్తకం అందించినట్లు తెలిపారు.


పట్టాపాస్‌పుస్తకం అందిస్తున్న తహసీల్దార్ మాలతి

కాంగ్రెస్ పార్టీకి ఓటుతో సమాధానం చెబుదాం

మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు భవాని, నాయకులు

పెద్దశంకరంపేట(మెదక్): కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటుతో సమాధానం చెప్పాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు అవుసుల భవానిమాజీ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆమెతో పాటు మాజీ ఎంపీటీసీ దామోదర్, మాజీ వార్డు మెంబర్ హరికిషన్, నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..అమలు కాని హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, నాయకులు సురేష్‌గౌడ్, సుభాష్, మానిక్‌రెడ్డి, ఎస్. విఠల్, శంకరయ్య, శంకర్‌గౌడ్, నర్సింలు తదితరులున్నారు.

చెరువు గండి పూడ్చిన అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని సంగాయిపేట పెద్దచెరువుకు గండిపడింది. ఈ విషయంపై శనివారం సాక్షిలో ‘సంగాయిపేట చెరువుకు గండి’ పేరుతో వార్త ప్రచురితమైంది. ఈ మేరకు స్పందించిన నేటిపారుదల శాఖ ఏఈ మాధురి సిబ్బందితో కలిసి తాత్కాలికంగా మట్టితో గండి పూడ్చే పనులు చేపట్టారు. ప్రస్తుతం నీరు ఎక్కువగా ఉండడం కారణంగా శాశ్వతంగా పనులు చేపట్టేందుకు కొంత ఇబ్బందిగా మారిందని, నీరు తగ్గిన వెంటనే పకడ్బందీగా పనులు చేపడతామని ఏఈ తెలిపారు.


చెరువు గండి పూడ్చే పనిలో ఇరిగేషన్ అధికారులు, సిబ్బంది

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

వెల్దుర్తి(తూప్రాన్): ఉమ్మడి మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో విద్యార్థులు సత్కరించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారిని ఆయా పాఠశాలల్లో సన్మానించారు.

చందాయిపేటలో..

చేగుంట(తూప్రాన్): మండలంలోని చందాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాజీ సర్పంచ్ స్వర్ణలతభాగ్యరాజ్ ఆధ్వర్యంలో శనివారం ఉపాధ్యాయులను సన్మానించారు. సర్వేపల్లి జయంతి సందర్భంగా పాఠశాలకు చెందిన 20 మంది ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిషన్, విఠల్‌రెడ్డి, నర్సింలు, అజిత, సిద్ధిరాములు, శంకర్, వీణ, సలీం, రాములు, గిరిధర్, సౌజన్య పాల్గొన్నారు.

ఎంఆర్‌సీ కార్యాలయంలో..

రేగోడ్(మెదక్): స్థానిక ఎంఆర్‌సీ కార్యాలయంలో శనివారం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఆరుగురు ఉపాధ్యాయులను ఎంఈఓ గురునాథ్ సన్మానించారు. కాగా, కొత్వాన్‌పల్లి పాఠశాల హెచ్‌ఎం సరస్వతి, టి.లింగంపల్లి పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం ప్రభు, రేగోడ్ పాఠశాల ఉపాధ్యాయులు ప్రతాప్, ఆర్.ఇటిక్యాల ఉపాధ్యాయురాలు సంధ్య, పెద్దతండా ఉపాధ్యాయుడు అంబయ్య, పోచారం ఉపాధ్యాయురాలు బాలలక్ష్మి ఎంపికయ్యారు. కార్యక్రమంలో తహసీల్దార్ దత్తారెడ్డి, సుశీల, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు అంజిబాబు, రాజు, మంగ్యానాయక్, అశోక్, విఠల్, నరేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.


రేగోడ్: ఉపాధ్యాయులైన విద్యార్థులు

ఘనంగా స్వయంపాలన

రేగోడ్(మెదక్): స్థానిక మోడల్ పాఠశాలలో గురుపూజోత్సవం సందర్భంగా శనివారం విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డీఈఓగా దత్తు, ఎంఈఓగా అతీక్ తన్వీర్, ప్రిన్సిపల్‌గా మహేశ్వరి, వైస్ ప్రిన్సిపల్‌గా శృతి, పీఈటీగా ప్రవీన్, ఉపాధ్యాయులుగా హర్షవర్ధిని, లక్ష్మీ ప్రసన్న, నిక్షిత, శివాణి, సాయివైష్ణవి, పవిత్ర, దీక్షిత, నిఖిత, శివకుమార్, భరత్, ప్రవీణ్ తదితరులు ఒక రోజు ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రవీణ, ఉపాధ్యాయులు విఠల్, హరికృష్ణ, యాదుల్, రమణ, రవి, పీఈటీ శోభ తదితరులు ఉన్నారు.


రేగోడ్: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ గురునాథ్ తదితరులు

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

నర్సాపూర్: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల నంబరు 2లో ఇంతియాజ్ అలీఖాన్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు–2025కు ఎంపికయ్యారు. ఈ మేరకు ఆయనకు తోటి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.


నర్సాపూర్: అవార్డు అందుకుంటున్న ఇంతియాజ్ అలీఖాన్


చేగుంట: చందాయిపేటలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ స్వర్ణలత


వెల్దుర్తి: ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్న స్వప్నశ్రీ

సంక్షిప్త వార్తలు

◆ టీజీబీ చిట్కుల్ మేనేజర్‌గా అరవింద్

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు చిట్కుల్ శాఖ మేనేజర్‌గా అరవింద్ శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో సంగారెడ్డి జిల్లా మరెల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విధులు నిర్వహించారు. కాగా, చిట్కుల్ టీజీబీలో మేనేజర్‌గా విధులు నిర్వహించిన చంపాలాల్ కామారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు.

◆ నేడు ఆలయాల మూసివేత

శివ్వంపేట(నర్సాపూర్): సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం ఆలయాలను మూసివేస్తున్నట్లు వేద పండితులు వెంకటేశ్వరశర్మ, వామనశర్మ, చాకరిమెట్ల ఆలయ పౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ, సికింద్లాపూర్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయ ప్రధాన అర్చకులు ధనుంజయ్‌శర్మలు తెలిపారు. ఈ మేరకు మధ్యాహ్నం 12 గంటల నుంచి చాకరిమెట్ల ఆంజనేయస్వామి, శివ్వంపేటలోని బగలాముఖీ శక్తిపీఠం, సికింద్లాపూర్ లక్ష్మీనర్సింహస్వామి, దొంతి వేణుగోపాలస్వామి ఆలయాలు మూసివేయనున్నట్లు తెలిపారు. సోమవారం ఉదయం ఆలయాల శుద్ధి అనంతరం భక్తుల దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు.

◆ 9న బైక్ వేలం

నర్సాపూర్: మండల కేంద్రంలో ఈ నెల 9న బైక్ వేలం ఉంటుందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ గులాంముస్తఫా శనివారం తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గతంలో సీజ్ చేసిన సుజుకి యాక్సెస్ బైక్‌ను ఉదయం 11గంటలకు తమ కార్యాలయ ఆవరణలో వేలం వేయనున్నట్లు తెలిపారు. వాహనం ప్రారంభ ధర రూ. 9,150లుగా నిర్ణయించామని చెప్పారు. అయితే వేలంలో పాల్గొనేందుకు వాహనం ప్రారంభ ధరలో 25శాతం (2,288) ధరావతుగా చెల్లించి ఎంట్రీ పాసు పొందాలన్నారు. మరిన్ని వివరాలకు తమ కార్యాలయంలో సంప్రదించాలని సీఐ సూచించారు.

◆ డీఎస్పీ విచారణ

చేగుంట(తూప్రాన్): మండలంలోని చందాయిపేటలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్‌గౌడ్ శనివారం మహిళ వేధింపులకు సంబంధించిన కేసుపై విచారించారు. చందాయిపేటకు చెందిన ఓ వ్యక్తికి మనోహరబాద్ మండలానికి చెందిన ఓ మహిళతో పరిచయముంది. దీంతో సదరు మహిళను ఇంటికి తీసుకొచ్చి భార్యతో పాటు అందరూ కలిసి ఒకే ఇంట్లో ఉంటున్నారు. ఈ క్రమంలో అతను ఇబ్బందులకు గురి చేస్తు వేధిస్తున్నట్లు సదరు మహిళ చేగుంట పోలీస్‌స్టేషన్‌లలో ఫిర్యాదు చేసింది. ఈ విషయంపై డీఎస్పీ చందాయిపేటకు చేరుకొని కేసు విచారణలో భాగంగా గ్రామస్తులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళ దళితురాలు కావడంతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబంధించిన వివరాలను సేకరించారు.

◆ నష్టపోయిన రైతుల వివరాల సేకరణ

నిజాంపేట(మెదక్): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతుల వివరాలకు వ్యవసాయ విస్తరణ అధికారిణి శ్రీలత సేకరిస్తున్నారు. ఈ మేరకు శనివారం మండల పరిధిలోని చల్మెడలో ఆమె పంట నష్టపోయిన రైతులపొలాలకు వెళ్లి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

◆ బాలికల కబడ్డీ విజేత ‘పాపన్నపేట’



పాపన్నపేట(మెదక్): మండల కేంద్రంలో మూడు రోజులుగా సాగుతున్న ఎస్‌జీఎఫ్ క్రీడల్లో బాలికల బడ్డీలో పాపన్నపేట జట్టు, కోకోలో కుర్తివాడ జట్లు విజేతలుగా నిలిచాయి. కార్యక్రమంలో ఎంఈఓ ప్రతాప్ రెడ్డి, హెచ్‌ఎం మహేశ్వర్, పీడీలు సురేష్, మహిపాల్, రాజేందర్, రమేష్, ప్రభాకర్ ఉన్నారు.